

సిద్దిపేటలో శ్రీనితకు బొట్టు పెట్టి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



సిద్దిపేట లాల్ కమాన్ వద్ద ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు సతీమణి శ్రీనిత

## ఎవరో ఇస్తే తెలంగాణ రాలె..

# పోరాడి సాధించుకున్నాం



సిద్దిపేట కమాన్ : కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్‌కు మద్దతు పత్రాన్ని అందజేస్తున్న గౌడ సంఘం నేతలు

- తెలంగాణను దేశమే మెచ్చేలా చేసింది సీఎం కేసీఆర్
- మన బాపు కేసీఆర్.. మళ్లీ రావాలి.. ముఖ్యమంత్రిగా ఉండాలి
- మంత్రి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించండి
- మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత
- పట్టణంలో పలు వార్డుల్లో ప్రచారం

సిద్దిపేట, నవంబర్ 26 : తెలంగాణ ఎవరో ఇస్తే వచ్చింది కాదని, కొట్లాడి పోరాడి సాధించుకున్నామని మంత్రి తన్నీరు హరీశ్‌రావు సతీమణి శ్రీనిత అన్నారు. ఉత్తరాది నాయకులు తమ ఆధిపత్యం కోసమే పచ్చని తెలంగాణలో చిచ్చు రేపుతున్నారని మండిపడ్డారు. సిద్దిపేట పేరును దేశవ్యాప్తం చేసిన హరీశ్‌రావు పేరును ప్రపంచవ్యాప్తం చేయాలని ప్రజలను కోరారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో శ్రీనిత ఆదివారం ప్రచారం నిర్వహించారు. శ్రీనితకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. రోడ్‌షోలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు, కౌన్సిలర్లతో కలిసి శ్రీనిత మాట్లాడారు. మంత్రి ఎక్కడికి వెళ్లినా ఏది చూసినా దాన్ని సిద్దిపేట ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తారని తెలిపారు. తాము ఫ్యామిలీతో ఫారెన్ వెళ్లినప్పుడు చూసిన డైనోసార్ పార్కును సిద్దిపేటలో ఏర్పాటు చేయడమే దానికి నిదర్శనమన్నారు. ప్రతి ఇంట్లో ఒక కుటుంబ సభ్యుడిలా ఉండే హరీశ్‌రావును ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మచ్చ విజితావేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కవితాసంపత్‌రెడ్డి, బ్రహ్మం, గుడాల సంధ్యాశ్రీకాంత్‌గౌడ్, భూంపల్లి శ్రీలతాశ్రీహరి, సాకి బాల్ లక్ష్మిఆనంద్, నాయకులు మణిదీప్‌రెడ్డి, కనకరాజు పాల్గొన్నారు.

### హరీశ్‌రావుకు కుల సంఘాల మద్దతు

సిద్దిపేట కమాన్, నవంబర్ 26 : మంత్రి హరీశ్‌రావుకు పట్టణంలోని పలు కుల సంఘాలు మద్దతు తెలిపాయి. మోచీ సంఘం మంత్రికి మద్దతు ప్రకటించింది మద్దతు పత్రాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సుకు అందజేసింది. గౌడ సంఘం సభ్యులు మంత్రి హరీశ్‌రావుకే మద్దతు ప్రకటించి, మద్దతు పత్రాన్ని రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్‌కు అందజేశారు. పట్టణంలోని 10వార్డులో పెరిక సంఘం సభ్యులు మంత్రి హరీశ్‌రావుకు మద్దతు తెలుపుతూ మద్దతు పత్రాన్ని హరీశ్‌రావు సతీమణి శ్రీనిత, మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సుకు అందజేశారు. మంత్రి హరీశ్‌రావుకు సిద్దిపేట లారీ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు పలికారు. హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, ఈర్షద్ హుస్సేన్‌లకు మద్దతు పత్రానిన అందజేశారు.

## బీఆర్‌ఎస్‌తోనే గౌడ జాతి అభివృద్ధి

**-రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్**

సిద్దిపేట కమాన్, నవంబర్ 26 : హైదరాబాద్‌లో మూసివేసిన కల్లు దుకాణాలు తెరిపించి గౌడన్నలకు వెన్నుదన్నుగా నిలిచింది సీఎం కేసీఆరేనని రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గీత కార్మికుల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. గత ప్రభుత్వాలు గీత వృత్తిని నిర్వీర్యం చేశాయని, పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ కుల వృత్తులను ప్రోత్సహించేలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నీరా పాలసీతో గౌడన్నల జీవితాల్లో వెలుగులు నింపనున్నదన్నారు. నీరా పాలసీ గౌడ జాతికి వరమన్నారు. ప్రతి గౌడ బిడ్డ బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలన్నారు. సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, కౌన్సిలర్లు వినోద్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు పల్లె బాలకిషన్ గౌడ్, సిద్దిపేట సంఘం అధ్యక్షుడు గాదగోని ప్రకాశ్‌గౌడ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రాఘవాపూర్‌లో మంత్రి సతీమణి ప్రచారం



రాఘవాపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి సతీమణి శ్రీనిత

సిద్దిపేట రూరల్, నవంబర్26 : మండలంలోని రాఘవాపూర్‌లో మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటను అభివృద్ధి చేసిన హరీశ్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఆమె వెంట ఎంపీపీ శ్రీదేవీరామచందర్‌రావు, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, బీఆర్‌ఎస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు



సిద్దిపేట రూరల్ : బీఆర్‌ఎస్‌లో చేరిన బీఎస్పీ, కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట రూరల్, నవంబర్ 26 : కాంగ్రెస్ నాయకుడు మిట్టపల్లి పరశురాములు, కాంగ్రెస్ వార్డు సభ్యులు కొలుపుల తిరుపతి, కోదాది దేవదాస్, బీఎస్పీ నాయకుడు కొండం బాబు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేశారు. సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రావు, జడ్పీటీసీ శ్రీహరిగౌడ్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నల్ల నరేందర్‌రెడ్డి, సర్పంచ్ రమేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు గ్యార తిరుపతి, బీఆర్‌ఎస్వీ గ్రామశాఖ అధ్యక్షుడు గ్యార సురేశ్, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి పాల్గొన్నారు.

నంగునూరు, నవంబర్ 26 : మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సుద్దాల రాజిరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, రవి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజెల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, రాజు, రజనీకాంత్, రమేశ్ పాల్గొన్నారు.



నంగునూరు : బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## క్రమశిక్షణకు మారు పేరు ఎన్‌సీసీ

సిద్దిపేట టౌన, నవంబర్ 26 : క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సీసీ అని ఎన్‌సీసీ అధికారి మహేందర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థుల కవాత్ ప్రత్యేకంగా నిలిచింది. అనంతరం అధికారి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ మొదటి యుద్ధ సమయంలో సైన్యానికి సాయం అందించడానికి ఎన్‌సీసీ ప్రారంభమైందన్నారు. ఎన్‌సీసీలో జాతీయ భావం నిస్వార్థ సేవ, నాయకత్వ లక్షణాలు నేర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మహేందర్, బాలకిషన్ పాల్గొన్నారు.



సిద్దిపేట కమాన్ : శ్రీనితకు మద్దతు పత్రాన్ని అందజేస్తున్న పెరిక సంఘం సభ్యులు



రాజనర్సుకు మద్దతు పత్రాన్ని అందజేస్తున్న మోచీ సంఘం నాయకులు



సిద్దిపేట టౌన్ : ప్రచారం చేస్తున్న 5 వార్డు కౌన్సిలర్ వినోద్‌గౌడ్



నంగునూరు : బద్దిపడగలో ప్రచారం చేస్తున్న నాయకులు

నంగునూరు : సిద్దన్నపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.